



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత దంపతులు

చౌడమ్మ కొండూర్ ఆలయంలో కవిత దంపతుల పూజలు

- స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు

నందిపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌడమ్మ కొండూర్ గ్రామంలోని శ్రీ రాజ్యలక్ష్మి సమేత నరసింహ స్వామి ఆలయంలో గురువారం ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. నరసింహ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన హోమం, స్వామి వారి కల్యాణంలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర మాజీ మేయర్ నీతూ కిరణ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు, నందిపేట జడ్పీటీసీ మాజీ సభ్యురాలు ఎర్రం యమున, బినోల పీఏసీఎస్ చైర్మన్ ఎం హన్మండ్లు, పార్టీ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నాయకులు ఉల్లి శ్రీనివాస్ గౌడ్, నక్కల భూమేష్, కోమన్‌పల్లి రాజన్న, మక్సూర్ మనోజ్, ఎడ్డిగారి దినేష్ తదితరులు ఉన్నారు.



హారతి తీసుకుంటున్న కవిత కుటుంబ సభ్యులు


9న ప్రధానమంత్రి అప్రెంటిషిప్ మేళా

నిజామాబాద్ అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9న ప్రధాన మంత్రి అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఐటీఐలో వివిధ కోర్సులు పూర్తి చేసి 18 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు వెబ్‌సైట్‌ నందు రిజిస్టర్ చేసుకొని 10వ తరగతి, ఐటీఐ, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒకసెట్ జిరాక్స్ తీసుకొని రావాలన్నారు. ఈ మేళాకు హైదరాబాద్ నుంచి లోటస్ ఎలక్ట్రానిక్, సన్‌రైస్ సోలార్, వరుణ్ మోటార్స్ టాటా మోటార్స్, హుందాయ్, గజానంద్ రైస్‌మిల్, సుభజిత్‌స్టాచ్‌మిల్, ప్రముఖుల కంపెనీల ప్రతినిధులు వచ్చి అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. వివిధ కంపెనీలలో గల అప్రెంటిషిప్ ఖాళీలను భర్తీ చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9441707536 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

హాకీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

ఆర్మూర్ రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మినిస్టేడియంలో గురువారం అంతర్ జిల్లాల హాకీ టోర్నీలో పాల్గొనే జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఎంపికకు 56 మంది క్రీడాకారులు హాజరు కాగా వారిలో నుంచి 18మంది క్రీడాకారులను నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదామస్తుల రమణ తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఆదిలాబాద్ జిల్లాలో జరగనున్న సబ్ జూనియర్ పురుషుల హాకీ టోర్నీలో పాల్గొంటారన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు ఈరవత్రి రాజశేఖర్ క్రీడాదుస్తులు, స్పోర్ట్స్ షూస్ అందజేశారు. కార్యక్రమంలో కోశాధికారి పింజ సురేందర్, చిన్నయ్య, సడాక్ నాగేష్, అంజు, సంతోష్ ఠాకూర్, ఈరవత్రి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు



- జిల్లాలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న అధికార యంత్రాంగం
- ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా అధికారుల ఏర్పాట్లు
- ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న నేతలు, ఆశావహులు

నిజామాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల కోసం యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఓటరు జాబితా అప్‌డేషన్ చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులను సమకూర్చిన అధికారులు ఓటరు మ్యాపింగ్‌ను కూడా చేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు ప్రకటించిన ఎన్నికలను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఓటరు లిస్టులను ప్రకటించిన అధికారులు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాట్లను చూస్తున్నారు. గ్రామ పంచాయతీలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించనుండటంతో ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లా అధికారులు ఓ వైపు ఏర్పాట్లను చేస్తుండగా వివిధ రాజకీయ పార్టీ నేతలు కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ, మండల స్థాయిలో పర్యటిస్తూ ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ఏర్పాట్లలో అధికారుల నిమగ్నం

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సిద్ధంగా ఉండాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్‌కు సంబంధించి ఏర్పాట్లను చేస్తున్నారు. ఓటరు లిస్టును సరిచూడటంతో పాటు మ్యాపింగ్ చేస్తున్నారు. గతంలో ప్రకటించిన ఓటరు లిస్టుకు అదనంగా కొత్తగా నమోదైన వారి లిస్టును కూడా కలుపుతున్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేషన్ చేస్తూ పంచాయతీ, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో పాటు పూర్తిస్థాయిలో ఇప్పటికే ఏర్పాట్లను చేశారు. సిబ్బందికి సంబంధించి ముందస్తుగానే నాలుగు నెలల క్రితం గురించి ఒకదఫా అవగాహన కూడా కల్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరగనుండటంతో వాటికి సంబంధించిన ఏర్పాట్లు చేశారు. బ్యాలెట్ బాక్సులు సమకూర్చడంతో పాటు పోలింగ్‌కు సంబంధించి సామగ్రిని కూడా పూర్తిస్థాయిలో సిద్ధం చేశారు. పంచాయతీ ఎన్నికల కోసం సంబంధించి వార్డు సభ్యులు, సర్పంచ్‌ల పోటీ కోసం గుర్తులను సిద్ధం చేశారు. రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించి పూర్తి చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీకి సంబంధించి కూడా ఈ ఏర్పాట్లను జిల్లా పరిషత్ అధికారులు చేశారు. ఇవేకాకుండా మున్సిపల్‌కు సంబంధించి పోలింగ్ కేంద్రాలతో పాటు ఓటరు లిస్టులకు సంబంధించి పూర్తి చేశారు. సర్పంచుల పదవీకాలం పూర్తయి సంవత్సరంన్నర కావడం ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం పూర్తయి సంవత్సరం అవుతుండటంతో ఏ క్షణంలోనైనా ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించనుండటంతో ఈ ఏర్పాట్లను చేశారు. ఈ మధ్యనే మిగతా పనులు పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో ఇతర ఏర్పాట్లను చేస్తున్నారు.

ప్రధాన పార్టీ నేతల అప్రమత్తం

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం ఎప్పుడైనా నిర్వహించే అవకాశం ఉండటంతో జిల్లాలోని ప్రధాన పార్టీల నేతలు కూడా అప్రమత్తమయ్యారు. జిల్లాలోని 545 గ్రామ పంచాయతీల పరిధిలో రిజర్వేషన్‌కు అనుగుణంగా సర్పంచ్‌గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది నేతలు ఓటరు లిస్ట్ తీసుకోవడంతో పాటు ఆయా గ్రామాల పరిధిలో ఉంటూనే ఆయా వర్గాలను కలుస్తూ రిజర్వేషన్ అనుకూలిస్తే తమకు మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఎన్నికల కోసం సిద్ధమవుతున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ రహితంగా జరగనుండగా ముందస్తుగానే కొంత మంది నేతలు ఖర్చులు కూడా పెడుతున్నారు. గ్రామాల్లో యూత్‌కు, ఇతర వర్గాలకు కావాల్సినవి అందిస్తూ కార్యక్రమాలను చేపడుతున్నారు. మండల స్థాయిలో పోటీ చేయాలనుకున్న నేతలు

మిగతా 8వ పేజీలో...

రాథం చెరువు శిఖం భూమి కబ్జా!

- చదును చేసి ప్లాట్లుగా మార్చి అమ్మేసిన రియల్ మాఫియా
- శిఖం భూమిలో అక్రమంగా వెలసిన బహుళ అంతస్తులు
- అక్రమ నిర్మాణాలకు యథేచ్ఛగా ఇంటి నెంబర్ల మంజూరు
- మామూళ్ల మత్తులో భీమ్‌గల్ మున్సిపల్ శాఖ అధికారులు

7

వ్యవసాయ సబ్సిడీ పరికరాలకు మంగళం!

- ఏళ్లు గడుస్తున్నా అందని ఆధునిక సాగు పరికరాలు
- తీవ్ర ఇబ్బందులో రైతులు
- పట్టించుకోని అధికారులు



ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

సమస్యల పరిష్కార వేదికలుగా రెవెన్యూ సదస్సులు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

బోధన్‌రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు వేదికలుగా నిలవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అధికారులకు సూచించారు. గురువారం సాలూర మండల కేంద్రంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని సంబంధిత రిజిష్టర్‌లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్‌లను, రిజిష్టర్‌లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. సమస్యల వారిగా ఆర్జీలను విభజిస్తూ పక్కాగా రికార్డులను పొందుపర్చాలన్నారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. జూన్ 20వ తేది వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని భూ సమస్యలు ఉన్న ప్రజలు ఈ సదస్సులకు హాజరై దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒక వేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించలేని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో ఆర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకుని వివరాల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

రైతులకు అవసరమైన సేవలను అందించాలి..

రుద్రూరు: భూభారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. గురువారం మండలంలోని రాణంపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావాల్సిన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. సాదాబైనామా, పెండింగ్ పౌతి, డీఎస్ పెండింగ్, భూ విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు, తదితర అంశాలపై పరిశీలించారు. సమస్యల పరిష్కారం దిశగా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ తారాబాయి, ఆర్ఐ భారతి, జూనియర్ అసిస్టెంట్ కోర్వ భూషణ్, శశిరేఖ, స్వాతి, ఈశ్వర్ పాల్గొన్నారు.

రోడ్డు వెంట సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్‌కు సాలూర గ్రామస్థుల వినతి

బోధన్‌రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బోధన్ నుంచి సాలూర వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, హైవే రోడ్డు నిర్మించి డివైడర్‌లకు రేడియం స్టిక్కర్లు అతికించాలని సాలూర గ్రామస్థులు అల్లె రమేష్ కలెక్టర్‌ను కోరారు. సూచిక బోర్డులు లేని కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు వేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. గురువారం కలెక్టర్ సాలూర గ్రామానికి ఆకస్మికంగా రావడం జరిగిందని ఈ సందర్భంగా హున్స, నాగన్‌పల్లి, సాలూర క్యాంప్ తదితర గ్రామాలకు వెళ్లడానికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అల్లె రమేష్ తెలిపారు. కలెక్టర్ సానుకూల స్పందనకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో మాట్లాడుతున్న సాలూర గ్రామస్థులు



కుష్టువ్యాధిపై సమీక్ష నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

2027 వరకు కుష్టు రహిత దేశంగా మార్చాలి : డీఎంహెచ్‌వో

నిజామాబాద్ అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): 2027 సంవత్సరానికల్లా దేశంలో నూతనంగా ఒక్క కేసు నమోదు కాకుండా కుష్టు రహిత దేశంగా మార్చడమే అందరి లక్ష్యంగా పనిచేయాలని జిల్లా వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. జిల్లాలో లెప్రసీ వ్యాధిగ్రస్తులను డిజిటలీకరణ చేయాలని డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం పీహెచ్‌సీ నోడల్ అధికారులకు కుష్టువ్యాధి నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఎంహెచ్‌వో రాజశ్రీ, ఎయిడ్స్ అండ్ లెప్రసీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు హాజరయ్యారు. అనంతరం డీఎంహెచ్‌వో రాజశ్రీ మాట్లాడుతూ.. కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఆశలు, ఏఎన్‌ఎంలు, పర్యవేక్షణ అధికారులు గృహ సందర్శనలో నూతనంగా కుష్టు వ్యాధులను గుర్తించి వారికి చికిత్స అందించాలన్నారు. అంతేకాకుండా నూతనంగా గుర్తించిన కేసులన్నింటినీ కుష్టు 2.0 శిక్షణ ద్వారా పొందిన అవగాహనతో లెప్రసీ వ్యాధిగ్రస్తులను డిజిటలీకరణ చేయాలన్నారు. శిక్షణ పొందిన పీహెచ్‌సీ స్థాయి అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, ఇతర అధికారులు

వీసీలో మాట్లాడుతున్న యోగితారాణా

ఈ ఏడాది నుంచే నూతన నవోదయ విద్యాలయాల్లో తరగతుల నిర్వహణ

- రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

నిజామాబాద్ అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఆయా జిల్లాలకు కొత్తగా మంజూరైన నవోదయ విద్యాలయాల్లో ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సూచించారు. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నర్సింహారెడ్డితో కలిసి గురువారం ఆయా జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితారాణా మాట్లాడుతూ.. జవహర్ నవోదయ విద్యాలయాలకు శాశ్వత ప్రాతిపదికన భవన నిర్మాణాల కోసం అనువైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన జిల్లాల్లో నవోదయ విద్యాలయాల భవన నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. శాశ్వత భవనాలు సమకూరే వరకు అందుబాటులో ఉన్న తాత్కాలిక భవనాల్లో ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు నిర్వహించాలని సూచించారు. తరగతి గదులు, నీటివసతి, టాయిలెట్స్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మరమ్మతులు, ఫర్నిచర్ వంటి వాటి కోసం ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, డీఈవో అశోక్, పంచాయతీరాజ్ ఈఈ శంకర్ పాల్గొన్నారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- పోలీసు కమిషనర్ సాయి చైతన్య



పాతంగల్ చెక్‌పోస్టులో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ

కోటగిరి,జూన్5(ఆంధ్రజ్యోతి): చెక్‌పోస్టులలో విధులు నిర్వర్తించే సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య సూచించారు. కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొతంగల్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్టును గురువారం రాత్రి సీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని చెక్‌పోస్టును కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామన్నారు. అక్రమంగా పశువులను తరలించడం వంటివి జరగకూడదని సూచించారు. ప్రతి వాహనానికి కాగితాలు పరిశీలించి వివరాలు నమోదు చేయాలన్నారు. అనంతరం పలు వాహనాలను తనిఖీ చేశారు. ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళ పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలని అన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట బోధన ఏసీపీ శ్రీనివాస్, రుద్రూరు సీఐ కృష్ణ, కోటగిరి ఎస్ఐ సునీల్ తదితరులున్నారు.

పచ్చదనంతో కాలుష్య నివారణ

- అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

సుభాష్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పచ్చదనం పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా జిల్లా కేంద్రంలోని బాలభవన్ వద్ద పచ్చజెండా ఊపి గ్రీన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ తిలక్‌గార్డెన్ నుంచి ప్రధాన వీధులగుండా న్యూ అంబేద్కర్ భవన్ వరకు చేరుకుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతం చేద్దామనే నినాదంతో యునైటెడ్ నేషన్స్ ప్రకటించిందన్నారు. భూమి, నీరు, వాయు సంరక్షణ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడం మొక్కలు

మిగతా 8వ పేజీలో...

మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినతి



బోధన్ ఏసీపీకి వినతిపత్రం అందజేస్తున్న ఎంఐఎం నాయకులు

బోధన్‌రూరల్,జూన్5(ఆంధ్రజ్యోతి): శనివారం నిర్వహించనున్న బక్రీద్ పండుగకు మైనారిటీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని గురువారం ఎంఐఎం పార్టీ నాయకులు బోధన్ ఏసీపీకి వినతిపత్రం అందించారు.బక్రీద్ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు హైమద్ బిన్ మొసిన్, హాజీ బిల్డర్, అఖిల్ ఫారూఖీ, వలియొద్దీన్, అక్తర్, సమీర్, ఉమర్, సలీం, చావుస్ తదితరులున్నారు.

● బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

కోటగిరి: బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోటగిరి ఎస్ఐ సునీల్ సూచించారు. కోటగిరి పోలీస్ స్టేషన్‌లో గురువారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని మైనారిటీ సోదరులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ కేవలం ముస్లిం సోదరులకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల మధ్య సోదరభావాన్ని సామరస్యాన్ని పెంపొందించే పండుగ అని ఎస్సై పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జుబేర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

అక్లూర్‌లో స్వర్గరథాన్ని ప్రారంభించిన ఆర్డీవో



అక్లూర్‌లో స్వర్గరథాన్ని ప్రారంభిస్తున్న ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్

వేల్పూర్ , జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామానికి పెర్కిట్‌కి చెందిన ఓదెల రాజేష్, ఓదెల రాకేష్ సోదరులు వితరణ చేసిన స్వర్గ రథాన్ని గురువారం ఆర్మూర్ ఆర్డీవో పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఓదెల సత్యనారాయణ గౌడ్, ఓదెల సునీతల స్మారకార్థం వారు స్వర్గరథాన్ని అక్లూర్ గ్రామానికి వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అక్లూర్ గ్రామ వీడీసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు సాటాపూర్‌కు ఎమ్మెల్సీ కవిత రాక

రెంజల్,జూన్5(ఆంధ్రజ్యోతి):నేడు మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హజరుకానున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు భూంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికేందుకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

గొర్రెలకు సీజనల్ వ్యాధుల నివారణ టీకాలు

మాక్లూర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి, వల్లభాపూర్ గ్రామాల్లో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులు, గొర్రెలకు సీజనల్ వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు డాక్టర్ కిరణ్‌దేశ్‌పాండే,డాక్టర్ ఉమమతహేర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఆర్డీవో కార్యాలయంలో మొక్కను నాటుతున్న సబ్‌కలెక్టర్



అంకాపూర్‌లో మొక్కలు నాటుతున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి



మొక్కలను నాటిన కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి

బోధన్‌రూరల్,జూన్5(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటాలన్నారు. పర్యావరణానికి మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుతం వస్తున్న వాతావరణ మార్పుల్లో చెట్ల గాలి మనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.పచ్చదనం, పరిశుభ్రత వల్ల ప్రజలకు ఆరోగ్యం అందుతుందన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, మున్సిపల్ డీఈ యోగేష్ పాల్గొన్నారు.

వర్ని: వర్ని మండల కేంద్రంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. అటవీ శాఖ, గ్రామ పంచాయతీ, మండల స్థాయి అధికారులు, నాయకులు మండల కేంద్రంలో మొక్కలు నాటారు. అటవీశాఖ వర్ని రేంజ్ అధికారులు పచ్చదనం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని తద్వారా పుష్కలంగా వర్షాలు కురిసి రాష్ట్రంలో పాడిపంటలు పండుతాయని వెల్లడించారు.

ఆర్మూర్‌రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో గురువారం గంగాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, ఆర్మూర్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ, పట్వారి తులసి కుమార్, గురడిరెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు చిన్న అనంత్‌రెడ్డి, సభ్యులు నర్సారెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోస్రా మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి, పాలిథిన్ కవర్ నిర్మూలన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వారసంత వద్ద మొక్కలు నాటి, ప్లాస్టిక్ కవర్ ఏరివేత చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ అధికారి కోటేష్ జాదవ్, బీట్ అధికారి హసన్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బిక్ష పోతారెడ్డి, పవన్, యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్:ప్రజలందరు పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ వార్డులను శుభ్రంగా ఉంచాలని, నియోజక వర్గ అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామని అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికి అందేలా తోడ్పాటునందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబాగౌడ్, మెప్మా టీఎంపీ ఉదయశ్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేఖ్‌మున్నా, పండిత్ పవర్, ఇంతియాస్, మాజీద్, కొంతం మురళి, మారుతిరెడ్డి, ఫయీం, భూపేందర్, అచ్చు, రవీకాంత్‌రెడ్డి, మరియ, సత్య, తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడదామని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాదర్ అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ (రాథం చెరువు) కట్టపై మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈకార్యక్ర మంలో ఎస్సై మహేష్, మేనేజర్ రాజేశ్వర్, సిబ్బంది నవీన్, మాణిక్యం,దేవేందర్,ఓంకార్, మెప్మా ఆర్పీలు జలజ, రజిని,రమా పాల్గొన్నారు.

మోపాల్:పర్యావరణాన్నిరక్షించుకున్నప్పుడే ప్రజలందరూ ఆరోగ్య వంతంగా ఉంటారని విద్యార్థులు గ్రామస్తులకు వివరించారు.గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోపాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు.మొక్కలను నాటడ మే కాకుండా వాటిని రక్షించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల ముందు రెండు మొక్కలను నాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబీ,రామ్‌చరణ్, అక్షర,ఆకృతి,నవీన్‌రెడ్డి,సంజీవ్‌రెడ్డి,సాత్విక్,ఉన్నారు.

నిజామాబాద్ కల్చరల్: పర్యావరణాన్ని మనం కాపాడితేనే మనం ఆరోగ్యంగా ముందుకు సాగుతామని బ్రహ్మకుమారి ఈశ్వరీయ సంస్థ నిర్వాహకురాలు బికె సునితా బెహన్‌జీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ సంస్థ ప్రతినిదులు, పర్యావరణ వాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్:ప్లాస్టిక్ వాడకం ద్వారా అనేక అనర్థాలు జరుగుతున్నాయని నిజామాబాద్ డివిజన్ ఫారెస్టు అధికారి సుధాకర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫారెస్టు కార్యాలయ ఆవరణలో గురువారం ప్లాస్టిక్‌ను ఏరివేశారు. ఉద్యోగులంతా కలిసి కార్యాలయం చుట్టూ ఉన్న ప్లాస్టిక్ చెత్తను ఏరివేశారు. ప్రతి ఒక్కరు చెట్లు పెంచి కాలుష్యాన్ని నియంత్రిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లు సంజయ్, రాధిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్:పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను వాడటం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. పర్యావరణ సమతుల్యత వల్ల అనేక ప్రకృతి వైపరిత్యాలు ఏర్పడటంతో మానవాళికి తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. అనంతరం నగరంలోని రామర్తి చెరువు పార్క్, కాలూర్ ట్యాంక్‌బండ్, లక్ష్మీసాయిప్రియనగర్‌లను సందర్శించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని కోర్టు ప్రాంగణం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు గురువారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా సీనియర్ సివిల్ న్యాయాధికారి శ్రీదేవి మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమె తెలిపారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ న్యాయాధికారి సరళరాణి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, ఖాందేష్ శ్రీనివాస్,కుందరపుశ్రావణ్,జెస్సుఅనిల్, బాబాగౌడ్, గంగారాం, లోక భూపతిరెడ్డి,అవారిరమేష్,గణేష్,శంఖర్, గోవింద్‌రాజు, జగన్ పాల్గొన్నారు.

రుద్రూరు: రైడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో రైడ్స్ నాయకులు కర్రోళ్ళ కృష్ణ, పత్తి రాము, బాలరాజు, ప్రవీణ్, సురేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని కోస్లీలో గురువారం యువకులు మొక్కలు నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక హనుమాన్ మందిరం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సందీప్, సతీష్, యోగేష్, నగేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి:ప్లాస్టిక్‌కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తహశీల్దార్ వెంకట్రావ్ అన్నారు. తిర్మన్‌పల్లి నర్సరీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట్రావ్, ఫారెస్టు రేంజ్ అధికారి రవిమోహన్‌భట్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: పర్యావరణం అత్యంత ప్రధానమైనదని పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి సమాజం లోని ప్రతీ పౌరుడు తనవంతు కృషి చేయాలని సత్యాశోధక్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. గ్రీన్‌కోర్ విద్యార్థులతో కలిసి నర్సయ్య మొక్కలు నాటారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులుసంతోష్,అనికేత్, గ్రీన్‌కోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్ లీగల్ : ప్రపంచ పర్యావరణం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయాధికారిని జీవీయెన్ భరతలక్ష్మి గురువారం కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రసంగించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయాధికారులు శ్రీనివాస్ ఆశలత , న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయాధికారి ఉదయ్ కుమార్ భాస్కర్ జూనియర్ సివిల్ న్యాయాధికారులు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు



ప్లాస్టిక్‌ను ఏరివేస్తున్న ఫారెస్టు సిబ్బంది



మొక్కలు నాటుతున్న కమిషనర్ దిలీప్‌కుమార్

కేబుల్ టీవీ ఆపరేటర్లు పోల్ ట్యాక్స్ చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈ విజయసారథి

ఎల్లారెడ్డి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కేబుల్ టీవీ ఇంటర్నెట్ ఆపరేటర్లు పోల్ ట్యాక్స్ తప్పనిసరిగా చెల్లించాలని ఎల్లారెడ్డి విద్యుత్ డీఈ విజయసారథి అన్నారు. గురువారం డివిజనల్ కార్యాలయంలో కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ఆపరేటర్లు విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కన కేంద్రాల్లో ఉన్న ఒక్కో విద్యుత్ స్తంభానికి పోల్‌ట్యాక్స్ రూ 20, గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలకు రూ. 15 చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా కేబుల్ ఆపరేటర్ విద్యుత్ సిబ్బంది సంయుక్తంగా సర్వే చేయాలని విద్యుత్ వైర్లకు కేబుల్ వైర్లు అడ్డు రాకుండా క్రమపద్ధతిలో బిగించాలని, ఈ ప్రక్రియ నెలరోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఈలు మల్లేశం, నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు.

'పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

దోమకొండ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వివేకానంద కాలనీ నుంచి చిన్న హన్‌మాన్ ఆలయం రోడ్డులో డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, సీతారాం మధు, గోపాల్‌రెడ్డి, కార్యదర్శి యాదగిరి,ఎఫ్ఏ లింగం, తదితరులు పాల్గొన్నారు

గోవధను నిషేధించాలి

కామారెడ్డిటౌన్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధను నిషేధించి, గోవధశాలలను తక్షణమే మూసి వేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బొల్లిరాజు అన్నారు. గురువారం విశ్వహిందూపరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని ఏవో అహ్మద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయ న మాటాడు తూ తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలని, ప్రతి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం గోశాలలను ఏర్పాటు చేయాలని తెలి పారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిత్యానం దం, ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, నగర సహాయ కార్యదర్శి విశ్వంగుప్తా, నగర బజరంగ్‌దళ్ సంయోజక్ రాజేష్, భరత్, శివ పాల్గొన్నారు.

ఆర్టీఐ రక్షక్ ఇన్‌చార్జిగా వెంకటేష్

భిక్కనూరు, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి నియోజకవర్గ ఆర్‌టీఐ రక్షక్ ఇన్‌చార్జిగా నియామకమైన భిక్కనూరు మండలకేంద్రానికి చెందిన శ్రీరాం వెంకటేష్‌ను గురువారం ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటు సేవాకార్యక్రమాలు చేస్తున్న వెంకటేష్ ముందుందు మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, లింబాద్రి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపల్లిలో ఉచిత వైద్యపరీక్షలు

రాజంపేట, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు వైద్యుడు వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కు ఉచిత రక్తపరీక్షలు చేసి మందులు అందించామని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరస్వతి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఎన్ఎం, ఆశలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మలేషియాలో జిల్లా కళాకారుల నృత్య ప్రదర్శన

నిజామాబాద్ కల్చరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):ఈనెల 8న మలేషియా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ కూచిపూడి నృత్య వేదికలో జిల్లాకు చెందిన కూచిపూడి నృత్య కళాకారుల ప్రదర్శన ఉంటుందని కూచిపూడి అధ్యాపకుడు దేవులపల్లి ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన సంగీత, రితిక, శరణ్య, అద్వైతి సంహితలు ప్రదర్శన ఇవ్వనున్నట్లు తెలిపారు.

'నిబంధనల మేరకు పాఠశాలలు నడపాలి'

బోధన్‌రూరల్,జూన్5(ఆంధ్రజ్యోతి): అకాడమీక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలలు నిర్వహించాలని, ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు పాఠశాలల గుర్తింపు తప్పనిసరిగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. బోధన్ మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల కరస్పాండెంట్లకు, ప్రధానోపాధ్యాయులకు మండల విద్యావనరుల కేంద్రం బోధన్‌లో సమావేశం ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారి నాగయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంఐఎస్ నగేష్, సీఆర్‌పీ దేవానంద్, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు

ఆర్మూర్ రూరల్ , జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండల పరిషత్ లోని సమావేశ పరిధిలో గురువారం మహిళలకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐకేపీ మహిళలకు గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు ఆఫీసర్ తెలిపారు.

ఏరాజ్‌పల్లిలో ధర్మశాలకు భూమిపూజ

బోధన్‌రూరల్,జూన్5(ఆంధ్రజ్యోతి):మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలో గల మహాలక్ష్మి మందిరం ఆవరణలో ధర్మశాల నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతలు మాజీ సర్పం చ్ ప్రమీలా సంజీవ్‌రెడ్డి కుటుంబసభ్యులు భూమిపూజ నిర్వహించారు.

సుంకెట్‌లో రెవెన్యూ సదస్సులో 73 ఫిర్యాదులు

మోర్తాడ్ , జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంకెట్ గ్రామంలో గురువారం మూడోరోజు భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు 73 ఫిర్యాదులను చేశారు. తహసీల్దార్ కృష్ణ రెవెన్యూ అధికారులు పాల్గొన్న సదస్సులో పలు సమస్యల పరిష్కారం కోసం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రైతులతో తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ ఫిర్యాదులు చేసిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రైతులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్, ముకురం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం

నసురుల్లాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలానికి బదిలీపై వచ్చిన తహసీల్దార్ సువర్ణకు గురువారం నసురుల్లాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వాగతం పలుకుతూ, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సువర్ణ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింలు గౌడ్, ఏం.డి అఫ్రోచ్, టేకుల సాయిలు, రీహన్, హాజీపూర్ రాము, అల్లం గంగారం, అఫ్రోజ్, లక్ష్మణ్, అల్లం రాములు, గంపల శంకర్, బద్రి, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సువర్ణను సన్మానిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌ల అందజేత



ఏర్గట్లలో ప్రొసీడింగ్‌లు అందుకున్న లబ్ధిదారులు

ఏర్గట్ల,జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జీపీ కార్యాలయం వద్ద గురువారం గ్రామంలోని 49 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ప్రొసీడింగ్‌లను స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌ల పేరుతో పేద ప్రజలను ఆశలకు గురిచేసి ఒక్కరికి కూడా అందజేయలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలంలో ఒక మండల కేంద్రంలో 49 మంది లబ్ధిదారులకు మంజూరు చేసిందని తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, రేండ్ల రాజారెడ్డి, గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, ముస్కు మోహన్, గణేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం అంకా పూర్‌లో గురువారం సీఈ చైతన్య కుమార్, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు సేకరించారు. అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉన్నాయా, అనర్హులు ఉన్నారా అని విచారణ జరిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారి నివాసాలను పరిశీలించారు. కార్యక్రమంలో పీడీ గంగాధర్, మేనేజర్ ఆనంద్, డీఈ నర్సింహా, ఏఈ శృతిలయ, ఏఈఈ నివార్థి , కార్యదర్శి హారిక, పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోసి భూమిపూజ చేశారు. గురువారం జక్రాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సొప్పరి వినోద్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వసంత్‌రావు, మండల మైనార్టీ అధ్యక్షుడు అక్బర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్ : పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్ అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, నాయకులు తలారి నవీన్, ప్రమోద్, ప్రసాద్, గుండెటి రాములు, నాయకులు పాల్గొన్నారు.

కోటగిరి : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు కొట్టం మనోహర్ పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గురువారం 26మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విండో అధ్యక్షులు కూచి సిద్దు, నాయకులు బర్ల మధు, బర్ల సాయిలు, పంచాయతీ కార్యదర్శి ముజాఫర్ బేగ్, ఆటో సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

భీమ్‌గల్ , జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని నాలుగవ వార్డులో బాధితులకు మండల కాంగ్రెస్ నాయకులు గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. వివిధ కారణాలతో చికిత్స పొందిన బాధితులకు కాంగ్రెస్ పారీట నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, ఎస్సీసెల్ అధ్యక్షుడు అనంతరావు, మందుల కిరణ్, మహేందర్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి రెండు రోజుల జైలు

ఆర్మూర్‌టౌన్ , జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరికి సెకండ్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్ రెండు రోజులు సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలో డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పట్టుబడ్డ పాపయ్య, కిశోర్‌లను ఎహెచ్‌వో కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టు ఎదుట హాజరుపర్చగ వారికి రెండు రోజుల సాధారణ జైలుశిక్ష విధించినట్లు ఆయన తెలిపారు.

కస్తూర్బాలో దరఖాస్తులకు ఆహ్వానం

మెండోర, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీసీ, బైపీసీలో తాత్కాలిక అధ్యాపక పోస్టులకు తెలుగు, ఇంగ్లీష్, గణీతం,వృక్షశాస్త్ర జంతుశాస్త్ర, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రంలో ఖాళీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తులు నేడు సాయంత్రం వరకు పాఠశాలలో సమర్పించాలని కోరారు.

ముగిసిన డిగ్రీ పరీక్షలు

డిచ్‌పల్లి,జూన్ 5 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ రెగ్యూలర్,బ్యాక్‌లగ్ పరీక్షలు గురు వారం ప్రశాం తంగా జరిగాయని ఆడిట్‌సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ తెలిపారు. డిగ్రీ సీబీసీఎస్ బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, 2,4,6వ సెమిస్టర్ రెగ్యులర్, 1,3,5 వ సెమి స్టర్ బ్యాక్‌లగ్ (2020-2024) 17 వరోజు ప్రశాంతంగా ముగిసాయి. ఉమ్మ డి జిల్లా పరిధిలో 32పరీక్ష కేం ద్రాలలో పరీక్షలు జరిగాయని ఘంట చంద్రశేఖర్ తెలిపారు.ఉదయం జరిగినసెమిస్టర్ పరీక్షలకు 325 విద్యార్థులకు గాను 312 హాజరయ్యారు. 13 గైర్హాజరయ్యారని చంద్రశేఖర్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

బోధన్‌రూరల్,జూన్5(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలం అమ్దాపూర్ శివారులోని పంట పొలాల్లో గురువారం జీలకర కాశీరాం అనే రైతుకు సంబంధించిన ఎద్దు ట్రాన్స్‌పార్మర్ వద్ద మేస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందింది. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

వర్ని,జూన్5(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం తగిలేపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అక్కమ్మ(56) గురువారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం సమస్యలతో బాధపడుతూ తీవ్ర మనస్థాపానికి లోనై ఇంట్లో ఉరేసుకుని ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఎస్ఐ చెప్పారు. మృతురాలి కుమారుడు రవి ఫిర్యాదు శవ పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

మహిళ అదృశ్యం

రెంజల్,జూన్5(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలోని అంబం గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబం గ్రామానికి మహిళ 19సంవత్సరాలు గత వారం రోజుల క్రితం తన తాతయ్య ఇంటి వద్దకు ఉండడానికి వచ్చి గురువారం ఉదయం 5గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని మహిళ ఆచూకీ కోసం చుట్టు పక్కల బంధువుల వద్ద ఆచూకీ కోసం వెతకగా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో మహిళ తాతయ్య రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కోటగిరి,జూన్5(ఆంధ్రజ్యోతి): కోటగిరి ఉమ్మడి మండలంలోని కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను గురువారం మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పరామర్శించారు. పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చాకూర్ గంగాదర్ తల్లి లక్ష్మీబాయి ఇటీవల మృతి చెందారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి తండ్రి కోటిరెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు.

పనిచేయని మూడో కన్ను

- నసురుల్లాబాద్‌లో నిఘా కరువు, రాత్రివేళల్లో దొంగతనాలు
- పట్టుకునేందుకు నిఘా లేక పోలీసుల అవస్థలు
- సీసీ కెమెరాల పునరుద్ధరణకు చర్యలు తీసుకునేనా?



నసురుల్లాబాద్ బస్టాండ్ ప్రాంతంలో పని చేయని సీసీ కెమెరాలు

నసురుల్లాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండల కేంద్రంలో వీధి, వీధినా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అవి మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. మండల కేంద్రంలో ఏ వీధిలో చూసిన సీసీ కెమెరాలు పనిచేయని మూడో కన్నుగా మిగిలిపోయాయి.. ఎప్పుడైనా దొంగతనాలు, ఇతర నేరాలు జరిగిన నిఘలేక దుండగులను పట్టుకునేందుకు పోలీసులు అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉంటే బైక్ దొంగతనాలు, రాత్రి వేళల్లో మందుబాబులు రోడ్డుపైనే మద్యం తాగడం, చిల్లర దొంగతనాలు నివారించుదామంటే సీసీ కెమెరాలు పని చేయకపోవడంతో పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. మండలంలోని ఆయా గ్రామాల్లో మొత్తం 150 సీసీ కెమెరాలు ఉండగా అందులో సగానికి పైగా గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు.. దీంతో వేల రూపా యలు ఖర్చు చేసిన సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పోలీ సులు పూర్తిగా విఫల మైనట్లు చెప్పుకోవచ్చు. అంతే కాకుండా గ్రామాల్లో చందా చేసి మరి సీసీ కెమె రాలు ఏర్పాటు చేసిన వాటి పర్యవేక్షణ లేకా పోయింది. దీంతో అవి వృథాగా మారాయి. ఏదైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు నిందితులను గుర్తించుదామన్నా, సీసీ కెమెరాలు లేక పోలీసులు సతమతమవుతున్నారు.. నిజామాబాద్ - బాన్సువాడ ప్రధాన రహ దారిపై ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వా పోతున్నా రు. ఇప్పటికైనా పోలీసు శాఖ పనిచేయని సీసీ కెమెరాల పర్యవేక్షణ చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

● సీసీ కెమెరాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం



మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని తమ దృష్టికి వచ్చింది. వాటిని త్వరలోనే మరమ్మతులు చేయించి అందు బాటులోకి తీసుకోస్తామన్నారు. అదేవిధంగా ప్రమాదాలు జరగకుండా రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహించి అరికడతాం. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తిరిగితే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలి. - లావణ్య, ఎస్సై, నసురుల్లాబాద్



కాడెద్దులతో దుక్కి దున్నుతున్న రైతు(ఫైల్)



మెండోరాలో పసుపు యంత్రం కొనుగోలు చేసి పంట వేస్తున్న రైతు

వ్యవసాయంలో సబ్సిడీ పరికరాలకు మంగళం

- ఏళ్లు గడుస్తున్నా.. అందని దుస్థితి
- తీవ్ర ఇబ్బందులో రైతన్నలు
- పట్టించుకోని అధికారులు

మెండోర , జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఆధునిక వ్యవసాయం రోజురోజుకు ప్రశ్నార్థకంగా మారుతోంది. యాంత్రీకరణ పరిజ్ఞానం ఆశించిన స్థాయిలో రైతులకు అందడం లేదు. మారుతున్న కాలానికి అనుగుణంగా తక్కువ పెట్టుబడితో సాగుచేసి అధిక దిగుబడులు పాధించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ చేసుతన్న ప్రచారం కార్యరూపం దాల్చడం లేదు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను గత ప్రభుత్వం పక్కన పెట్టినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో రైతుల పరిస్థితి అధ్వానంగా తయారయింది. దీంతో సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆగిన వ్యవసాయ పథకాలు

వ్యవసాయ రాయితీ పరికరాలు ఒక్కొక్కటిగా 2006-2007 నుంచి దశల వారిగా నిలిచిపోయాయి. రైతులకు ఎక్కువగా ఉపయోగపడే నాగళ్లు ఇతర పనిముట్లు 2014 లోనే ఆగిపోయాయి. దీంతో వ్యవసాయ భూమిలో ఎద్దులతో పని చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2016017 ఆర్థిక సంవత్సరం వరకు అందుబాటులో ఉన్న పనిముట్లు ఆ తర్వాత పూర్తిగా కనుమరుగయ్యాయి. దీంతో కొన్నేళ్ల నుంచి రైతన్నలు తప్పని పరిస్థితుల్లో లక్షల రూపాయలు అప్పులు చేసి పరికరాలను కొనుగోలు చేసుకుంటామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

ఆందోళనలో రైతన్నలు

మండల వ్యాప్తంగా ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మండలంలో పదకొండు గ్రామ పంచాయితీలకు గాను సుమారు 6వేల మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. వీరికి గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పథకాలు, సబ్సిడీ ద్వారా వచ్చే రోట్ వెటర్ ,కల్ట్ వెట్ లైవాన్ పంపులు, మినీ ట్రాక్టర్లు, టార్పాలిన్ కవర్‌లతో పాటు ఇతర పరికరాలను సబ్సిడీపై పంపిణీ చేసేది కానీ ప్రస్తుతం రాయితీపై పరికరాలు అందకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సరైన యాంత్రీకరణ సామాగ్రిని మంజూరు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల బాధలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వానకాలం నాటికి వ్యవసాయ పరికరాలను అందించేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

పదేళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం.

-గోపిడి గంగారెడ్డి, రైతు, బుస్సాపూర్



గత ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ పరికరాలను ఏటా అందిస్తుండేది. కానీ పదేళ్లుగా సబ్సిడీ పరికరాలు రావడం లేదు. వ్యవసాయానికి కావలసిన పరికరాలు లేక లక్షల రూపాయలు అప్పులు తెచ్చి అధిక ధరలకు వ్యవసాయ యంత్రాలు కొంటున్నాము. ప్రభుత్వం రైతులకు సబ్సిడీ కింద పరికరాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వం సబ్సిడీ పరికరాలు అందజేయాలి

-మిట్టపల్లి వెంకటరెడ్డి, రైతు, మెండోర



రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని సబ్సిడీ పరికరాలు అందజేయాలి. సబ్సిడీ యంత్రాలు లేక కొనుగోలు చేద్దామంటే అప్పు చేయాలి. పంట వేయాలంటే అద్దెకు యంత్రాలు తెచ్చుకోవాలి. ఇలా చేస్తే వచ్చే పంట పెట్టుబడి కూడా చాలడం లేదు. ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సబ్సిడీ పరికరాలు పంపిణీ చేయాలి.

ఎల్లారెడ్డిలో పేకాట జోరు

- ఆర్థికంగా నష్టపోతున్న కుటుంబాలు



పేకాట ఆడుతూ పట్టుబడిన వ్యక్తులు

ఎల్లారెడ్డిరూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పేకాట ఆడుతూ ఆర్థికంగా దీన స్థితిలో ఎన్నో కుటుంబాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నా పేకాటరాయుళ్ల బరితెగింపు అదుపు కావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పేకాట స్థావరాలపై వరుస దాడులు నిర్వహించి పలువురిని అరెస్ట్‌చేసిన పేకాట రాయుళ్ల తీరు మారడం లేదు. కొత్తకొత్త నిర్మానుష ప్రదేశాలు ఎంచుకొని గ్రూపులు గ్రూపులుగా వెళ్లి జూదం ఆడుతున్నారు. పట్టణాలలో పోలితే గ్రామీణ ప్రాంతాల్లో పేకాట సంస్కృతి ఇటీవల పెరుగుతుంది. ఎల్లారెడ్డి మండల పరిధిలోని శివనగర్ మాచాపూర్(పెద్దారెడ్డి) సాతెల్లి, కళ్యాణి పలు గ్రామాలలో పేకాట ఆడుతూ పట్టుబడిన పలువురిపై కేసులు నమోదుచేశారు. గత వారంలో మాచాపూర్ గ్రామంలో కట్టుబడిన 5 మంది, శివనగర్ గ్రామంలో ముగ్గురిపై కేసు నమో దైంది. అయిన కొందరిలోమార్పురావడం లేదు. కష్టపడి పనిచేయకుండా దొడ్డిదారిలో సంపాదించాలని మోజులో తీవ్రమైననష్టానికి గురవుతున్నారు. కష్టపడకుండా వచ్చే సొమ్ముతో కొటిశ్వరులు కావాలనుకోవడం అత్యాశే అని గ్రహించలేకపోతున్నారు. మద్యపానం, పేకాటతో ఆయా కుటుంబాల్లో అలజడి నెల కొంటుంది. అప్పులపాలై రొడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిత్యం తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సంస్కృతి ఇలాగే కొనసాగితే ఆస్తులు, అభరణాలు అమ్ముకోవాల్సి వస్తుందని విచారం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తరచూ పటిష్టమైన నిఘా పెట్టి పేకాట ఆడుతున్న వారిని అదుపు చేయాలని మహిళలు కోరుతున్నారు.

అనుమానిత ప్రాంతాలపై నిఘా పెట్టాం

మహేష్, ఎస్సై,ఎల్లారెడ్డి



అనుమానిత ప్రాంతాలపై నిఘాపెట్టి నిత్యం గాలింపు చర్యలు చేపడుతున్నాం. పేకాట వలన ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ప్రత్యక్ష సాక్షాలను ఉదాహరిస్తున్నాం. పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించాం. ఎవరైన పేకాట ఆడిన ప్రోత్సహించిన చట్టప్రకారం శిక్షిస్తామని హెచ్చరిస్తున్నాం.

ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు

- విత్తనాలు ఎరువుల కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్మూర్ రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అకాలవర్షాలు కురువడంతో పాటు బుతుపవనాలు ముందే రావడంతో వాతావరణం చల్లబడింది. దీంతో వానాకాలం సాగు ప్రారంభం కానుంది. రైతులు బోరుబావుల కింద ఇప్పటికే మొక్కజొన్న పంటను సాగుచేశారు. విత్తనాలు, ఎరువుల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ప్రైవేట్ కంపెనీలు తమ ప్రచారాలతో రైతులను మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తే రైతులు మోసపోకుండా ఉంటారు.

వానాకాలం సాగుకు సిద్ధమైన రైతులు

వానకాలం పంట సాగుకు రైతులు సిద్ధం అవుతున్నందున ఎరువులు, విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు వహించాలి. వివిధ కంపెనీల ప్రకటనలు ఆర్బాటాలను చూసి మోసపోవద్దు. విత్తనాల కొనుగోలు సమయంలో రశీదులు తప్పని సరిగా తీసుకోవాలి. ప్రభుత్వం, వ్యవసాయశాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు సమయాల్లో రశీదులపై విత్తనం రకం, కొనుగోలు తేదీ, డీలర్ సంతకం, రైతు సంతకం ఉండేలా చూడాలి. ఏవైనా కారణాలతో పంట మొలకలు రాని సమయంలో రైతులకు ఉపయోగపడుతాయి. అదే విధంగా కాలం చెల్లిన, గడువు దాటిన విత్తనాలను(లూజు), చిరిగిన ప్యాకెట్లు, సంచులు కొనుగోలు చేయవద్దు. రశీదుపై రాయబడిన పేరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమ్మకపు నెంబరు, విక్రయదారుడి పేరు, చిరునామ, సంతకం, తేదీ, విత్తనం రకాల పేర్లు, బ్యాచ్‌నెంబర్, గడువుతేదీ, నికర తూకం లాంటివి తప్పనిసరిగా నమోదు చేసి ఉంటాయి వాటిని గమనించాలి.



విత్తనాలను తనిఖీ చేస్తున్న టాక్స్‌ఫోర్స్ అధికారులు (ఫైల్)

రాథం చెరువు శిఖం భూమి కబ్జా!

- చదును చేసి ప్లాట్లుగా మార్చి అమ్మేసిన రియల్ మాఫియా ● శిఖం భూమిలో అక్రమంగా వెలిసిన బహుళ అంతస్థులు
- అక్రమ నిర్మాణాలకు ఇంటి నెంబర్లు ఇస్తున్న టౌన్‌ప్లాన్ అధికారులు ● మామూళ్ల మత్తులో మున్సిపల్ అధికారులు

భీమ్‌గల్ రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ పట్టణం మున్సిపల్‌గా ఏర్పడినప్పటి నుంచి భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఒకగజం భూమి ధర లక్ష రూపాయలు పలుకుతుంది. దీనితో సామాన్య ప్రజలు ప్లాటు కొనే పరిస్థితి లేదు. భూముల ధరలు పెరగడంతో రియల్ మాఫియా ప్రభుత్వ, అసైన్డ్, శిఖం, ఇనాం భూములపై కన్ను పడింది. భీమ్‌గల్ మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రాథం చెరువు శిఖం భిమిలో రియల్ ఎస్టేట్ వ్యాపా రులు కబ్జా చేసి ఆ భూమిని చదును చేసి అక్రమంగా లే అవుట్ చేసి అమాయకులకు గజానికి ఇరవై వేల రూపాయలకు అమ్మి కోట్ల రూపాయలు సంపాదించారు. రాథం చెరువు శిఖం భూమి సర్వే నెంబ ర్ 27లో 72 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. కానీ ఈ రికార్డులకే పరిమితం అయింది. దాదాపు 30 ఎకరాల భూమిని రియల్ మాఫియా మిం గేసింది. ఈ శిఖం భూమిని ఆనుకుని ఉన్న ఇనాం భూమి సర్వే నెం బర్ 12లో పదిహేను గుంటల భూమి ఉంది. ఈ శిఖం భూమినిలో అక్రమంగా వేసిన ప్లాట్లకు సర్వే నెంబర్ 12కు బై నెంబర్లు వేసి రిజి స్ట్రేషన్ చేశారు. గతంలో ఇరిగేషన్ అధికారులు చెరువు కబ్జాకు గురి కాకుండా కందకం తీశారు. కానీ ఆ కందకాన్ని రియల్ మాఫీయా పూ డ్చేసి చెరువులో పెద్ద ఎత్తున మొరం పోసి ప్లాట్లు పెట్టారు. ఈ వెం చర్లలో అక్రమంగా గృహ నిర్మాణాలు జరుతున్న మున్సిపల్ అధికారు లు పట్టించుకోవడం లేదు. ఈ శిఖం భూమిలో అక్రమంగా నిర్మాణం చేసుకున్న వారికి మున్సిపల అధికారులు లక్షల రూపాయలు తీసుకుని ఇంటి నెంబర్లు ఇస్తున్నారని సమాచారం. శిఖం భూమిని క బ్జాదారుల నుంచి కాపాడాలని పలుమార్లు రెవెన్యూ అధికారులను సంప్రదించిన పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కబ్జాకు గురైన రాథం చెరువు శిఖం భూమిని సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.



శిఖం భూమిలో వెలిసిన భవనాలు

శిఖం భూమి కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటాం

-మహ్మద్ షబ్బీర్, తహసీల్దార్, భీమ్‌గల్



భీమ్‌గల్ రాథం చెరువు సర్వే నంబర్ 27 లో 72 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ శిఖం భూమిలో అక్రమగా గృహ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించాం. కబ్జా విషయాన్ని జిల్లా అధి కారులకు నివేదించాం. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల తరుపున జయింట్ సర్వే చేసి కబ్జాకు గురైన భూమిని స్వాదీనం చేసుకొని కబ్జాదారులపై చర్యలు తీసుకుంటాం. అలాగే శిఖం భూమిలో అక్రమంగా నిర్మించిన గృహ నిర్మాణాలను తొలగించి సూచిక బోర్డు ఏర్పాటు చేసి చెరువు చుట్టు కందకం తీస్తాం. శిఖం భూములను కబ్జాచేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించాం.

బందీ అవుతున్న బాల్యం!

- రెండేళ్లకే స్కూళ్ల బాట పడుతున్న చిన్నారులు
- జిల్లాలో విచ్చలవిడిగా వెలుస్తున్న ప్లే స్కూళ్లు
- శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం పడుతుందంటున్న వైద్యులు

రెంజల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల నుంచి ఆరేళ్ల వరకు పిల్లలది ఆడిపాడే వయసు. కానీ మారుతున్న కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తల్లిదండ్రులు ఆ ఒత్తిడిని పిల్లలపై రుద్దుతున్నారు. దీంతో వారి మానసిక శక్తి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. పిల్లలకు తల్లిదండ్రులు రోల్ మోడల్ అమ్మానాన్నలను చూసే ప్రతీ విషయాన్ని నేర్చుకుంటారు. పదేళ్ల వయసు వరకు ఎక్కువ సేపు తల్లిదండ్రులతో గడిపేందుకు ఆసక్తి చూపుతారు. తల్లిదండ్రుల చూపు స్పర్శ ద్వారానే అనేక విషయాలు నేర్చుకుంటారు. కాని నేటితరం చిన్నారులు రెండేళ్లకే స్కూల్ బాట పడుతుండడంతో వీటికి దూరమవుతూ మానసిక ఒత్తిడికి గురవుతున్న పరిస్థితి ఏర్పడుతుంది. జిల్లా కేంద్రంలో చిన్న పిల్లల కోసం చైల్డ్‌కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. పిల్లలకు అన్నివిధాల వసతులు కల్పిస్తామని చెబుతూ తల్లిదండ్రులను నమ్మిస్తున్నారు. దాంతో రెండేళ్లకే ప్లే స్కూల్లో చేర్పిస్తున్నారు.

● పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్లే స్కూళ్లు

నిజామాబాద్ జిల్లాలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ప్లే స్కూళ్లు పెరిగిపోతున్నాయి. అక్కడ పిల్లలకు భద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఆయాలు, అటెండర్ తల్లిదండ్రులు ఇచ్చిన ఆహారాన్ని కూడా సరిగ్గా తినిపించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తల్లిదండ్రుల పూర్తి పర్యవేక్షణలో ఆరేళ్ల వరకు పెరిగిన చిన్నారులకు మిగతా వారికి తేడా గుర్తించవచ్చు. తల్లిదండ్రుల వద్ద పెరిగిన పిల్లలు మూడు రేట్లు అధిక బరువు ఎత్తు పెరగడంతో పాటు ఆరోగ్యంగా ఉంటున్నారు. ప్రతి అంశాన్ని తల్లిదండ్రులు శ్రద్ధగా అర్థమయ్యేలా చెప్పడానికి ఇష్టపడతారు. దాంతో వారిలో మంచి నైపుణ్యాలు అలవడుతాయి. అన్నిరకాల పౌష్టికాహారం కూడా తల్లి అందిస్తుంది.

● పసి మనసులపై వ్యతిరేక భావం

వివిధ వృత్తుల్లో బిజీబిజీగా ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను ఏదో ఒక పాఠశాలలో చేర్పిస్తే నాలుగు అక్షరాలు నేర్చుకుంటారని రక్షణ ఉంటుందని ప్లే స్కూళ్లలో చేర్పిస్తున్నారు. ఇది చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇంట్లో ఆడిపాడే వయసులో పాఠశాలలో బంధించడం పాఠశాలలో టీచర్స్ ముందు కూర్చోవడం వల్ల వ్యతిరేక ఫలితాలు వస్తాయని సైకాలజిస్టులు చెబుతున్నారు.



వర్ని రోడ్‌లోని రేషన్ షాపు వద్ద బస్తాలతో క్యూ కట్టిన కార్డుదారులు

ఫొటో న్యూస్



నాగారంలో ఉదయం 7 గంటలకే రేషన్ షాపు ఎదురుగా చెట్టు కింద కూర్చున్న లబ్దిదారులు



దుబ్బలో రేషన్ షాపు వద్ద బస్తాలతో క్యూ కట్టిన కార్డుదారులు

రేషన్.. పరేషాన్

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని తీసుకునేందుకు కార్డు దారులు క్యూ కడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచే షాపుల వద్ద బారులు తీరుతున్నారు. దుకాణం తెరవ కంటే ముందే పదుల సంఖ్యలో కార్డుదారులు వేచి చూస్తున్నారు. ఒక్కొక్కరికి మూడు నెలలకు సరి పడా బియ్యం ఇస్తుండటంతో చాలా సమయం పడుతుంది. ఒక్క కార్డు నమోదు చేయాలంటే 10 నుం చి 15 నిమిషాల సమయం పడుతుంది. గంటల తరబడి కార్డుదారులు దుకాణాల వద్ద వేచి చూడాల్సి వస్తుంది. ఒక్కో కుటుంబానికి మూడు నెలలు కలిపి కనీసం 50 కిలోలకు పైగా రావడంతో తీసుకెళ్లేం దుకు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని దుకాణాల్లో నాలుగు రోజుల్లోనే బియ్యం నిల్వలు అయిపోవడంతో లోడ్‌లను రాత్రివేళల్లో దింపుకుంటున్నారు. దుకాణాల్లో సరిపడా స్థలం లేకపోవడంతో విడతల వారిగా బియ్యాన్ని డంప్ చేసుకుంటున్నారు. నెలరోజుల వరకు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన కార్డు దారులు మాత్రం షాపుల వద్ద క్యూ కడుతున్నారు.

● (ఆంధ్రజ్యోతి, నిజామాబాద్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్)



రేషన్ షాపుల వద్ద బారులు తీరిన కార్డుదారులు



అంకాపూర్‌లో రెవెన్యూ సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



నర్సాపూర్‌లో దరకాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్



వేంపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ సిబ్బంది



అంక్సాపూర్ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

భూభారతి చట్టం ద్వారా రైతుల భూసమస్యల పరిష్కారం

● ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): భూభారతి చట్టం ద్వారా రైతుల భూసమస్యలు పరిష్కరం అవుతాయని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో గురువారం భూభారతి రెవెన్యూ చట్టం పై అవగాహన,రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎన్నో సంవత్సరాలుగా భూ సమస్యలపై పోరాటాలు చేస్తున్నారని భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. భూములు న్నప్పటికి వాటికి పట్టాలు లేకపోవడం భూముల కొలతలు సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు.ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా రైతుల నుంచి వచ్చిన దరఖాస్తును తహసీల్దార్ సత్యనారాయణ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హరీక, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: రైతులు ఎదుర్కొంటున్న తమ భూములకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించుకునే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టంలో భాగంగా గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకుంటూ.. తమ భూములకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించుకోవాలని అదపపు కలెక్టర్ (రెవెన్యూ) కిరణ్‌కమార్ అన్నారు. దరఖాస్తు స్వీకరణ పద్ధతిని పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల మూడో రోజు గురువారం నర్సాపూర్ గ్రామంలో సాయంత్ర 4 గంటల వరకు సుమారు 140 వచ్చినట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు, అసైండ్ భూముల కొనుగోలు(పీవోటీ), సాదాబైనామాలపై పట్టా భూముల కొనుగోలు అమ్మకాలు, మరణించినవారి పేర్లపై పట్టాల మార్పిడి, పట్టేదార్ పాసు బుక్కుల్లో తప్పుల సవరణ తదితర సమస్యలకు సంబంధించిన దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో శరత్, ఏఆర్ఐ ప్రదీప్‌గ్రామ కాంగ్రెస్‌నాయకులు సంజీవ్‌యాదవ్ రెవెన్యూ సిబ్బంది, రైతులున్నారు.

జక్రాన్‌పల్లి: రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని ఈ సదస్సులో రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ కిరణ్మయి అన్నారు. గురువారం మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

మోపాల్:రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని న్యాల్‌కల్, ఎల్లమ్మకుంట గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశారు. సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నపాల ద్వారా అధికారులకు సమర్పించారు. గత ప్రభుత్వం ధరణిని తీసుకురావడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు అధికారులకు వివరించారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న నమ్మకం ఉందని పలువురు రైతులు అన్నారు. అనేక మంది రైతుల భూములు పాస్ బుక్‌లు లేకపోవడంతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగామని ఇప్పుడు ప్రభుత్వం సదస్సులను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం సంతోషకరమన్నారు.

రెంజల్: మండలంలోని బోర్గాం గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులను తహసీల్దార్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన వెంట ఆర్ఐ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

డిచ్‌పల్లి: భూసమస్యల సత్వర పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని రైతులు సదస్సులు సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సతీశ్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వారసత్వ భూములు పట్టదారు పాస్ పుస్తకం లేకపోవడం సాధబైనామ కేసులు, హద్దుల నిర్ధరనపై ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మిట్టపల్లిలో జరిగిన రెవెన్యూ సదస్సులో సమస్యలను తెలుసుకున్న డీటీ శ్రీకాంత్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ మాట్లాడుతూ.. ఎన్నో రోజులు గా పెండింగ్ లో ఉన్న రెవెన్యూ భూసమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పరి ష్కారం చేయడం కోసం సదస్సులు నిర్వహించడం అభినందనీయమని అధి కారులు పరిష్కారంకు నోచుకునే అంశాలను రైతులకు వివరించి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగా ధర్, ఒడ్డం నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిరికొండ: గ్రామాల్లో రైతులకు భూ సమస్యలు లేకుండా చూడడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని ఉపతహసీల్దార్ ప్రవీన్‌కుమార్ అన్నారు. సిరికొండ మండలం మూషీర్‌నగర్ గ్రామంలో మూడో రోజు సదస్సును ప్రారంబిస్తు మాట్లాడారు. గ్రామాల్లో ఉండే రైతులు ఇక నుండి తమకు భూమి సమస్య ఉందని చేయడం కోసమే ఈ సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మీకు ఎలాంటి భూ సమస్య ఉన్న ధరఖాస్తు రూపేన తమకు అందజేయాలని ఆయన రైతులను కోరారు. సిరికొండలో తహసీల్దార్ రవీందర్ సదస్సులో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇక నుండి రైతులు సమస్యలు ఎదుర్కోవద్దనే ఈ చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చినందున రైతులు తమ సమస్యలను తెలుపుతూ ధరఖాస్తులను అందజేయాలని తహసీల్దార్ కోరారు.

వేల్పూర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్, నాయాబ్ తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. గురువారం వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్, కుకునూర్ గ్రామాలలో వారి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అంక్సాపూర్ గ్రామంలో 21, కుకునూర్ గ్రామంలో 19 ధరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్, రెవెన్యూ సిబ్బంది శేఖర్, మహేష్, అలేఖ్య, శ్రీనివాస్, ప్రజ్ఞ, ఉమ, శార, తులసినాయక్, ఆయా గ్రామాలకు కార్యదర్శులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని పోతంగల్, ధర్మారంలలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పోతంగల్‌లో 40, ధర్మారంలో 44 రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వెంకట రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, దేవిసింగ్ తదితరులున్నారు.

ముప్కాల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సును ముప్కాల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముప్కాల్ తహసీల్దార్ ముంతాజుద్దిన్ అన్నారు. గురువారం మూడవ రోజు ముప్కాల్ మండలంలోని వేంపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో మొత్తం 93 ఫిర్యాదులు తీసుకున్నామని భూసమస్యలున్న ప్రతీ ఒక్కరు రెవెన్యూ సదస్సులకు హాజరై తమ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



మచ్చర్ల రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకుంటున్న రైతులు

కోటగిరి: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గంగాధర్ సూచించారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లోని ఎత్తొండ, కొడిచర్ల గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్లు అజీజ్, మధు, ఆర్ఐ సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్: రైతులు భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిసుందని ఈ సదస్సులో రైతులు దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ రమేష్ అన్నారు. గురువారం ఆలూర్ మండలంలోని మచ్చర్ల గ్రామంలో రెవెనూయ సదస్సులు నిర్వహించారు. భూభారతి సదస్సులులో భూసమస్యల పరిష్కారం కోసం రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను భూభారతి అధికారులు పరిశీలించి రైతులను సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలపిఆరు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అరవింద్, ఏఆర్ఐ రేనా బాయ్, శ్రీజ, ప్రశాంత్, సర్వేయర్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ సురేష్, గీతా, నరేష్, సరిత, వసుందర, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి: తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తమ భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి రైతులను భూ సమస్యల నుండి విముక్తి కలిగించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, భూ సమస్యలు ఉన్న వారు తమ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్‌లు అనూష, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బ్రాహ్మణ్‌పల్లి గ్రామ రైతులు తదితరులున్నారు.

స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలి



ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్

సుభాష్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఎడపల్లి మండలంలోని అలీసాగర్ ఫిల్టర్‌బెడ్‌ను గురువారం మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫిల్టర్ అయ్యే తీరును తనిఖీ చేశారు. క్లోరినేషన్ ప్రక్రియ ఎలా కొనసాగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీసారి బెడ్ వాషింగ్ నిర్వహించాలని నీటిని స్వచ్ఛంగా అందించేందుకు అధికారులు అదనపు కృషి చేయాలని అన్నారు. రసాయనాల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గ్రంథాలయ సమావేశంలో చైర్మన్



గ్రంథాలయ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి

నిజామాబాద్ కల్చరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర స్థాయి గ్రంథాలయ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి పాల్గొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ కార్యాలయంలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో ఉన్న పలు సమస్యలను సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం గ్రంథాలయంలో సిబ్బంది కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో గ్రంథాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ పురస్కారం అందజేత

నిజామాబాద్ కల్చరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి అందించే తెలంగాణ ఆవిర్భావ పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయుడు జమాల్‌పూర్ గణేష్‌కు అందజేశారు. బుధవారం రాత్రి నగరంలో హరిదరచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ మహోత్సవ సభలో ఆయనకు పురస్కారాన్ని అందించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి సాహితీ విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య, ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, గంగాధర్, గుత్ప ప్రసాద్, నాగనాథ్, మధు, సాయిలు, జమాల్‌పూర్ రాజశేఖర్, సిర్పలింగం, సత్యనారాయణ, రూపేష్‌కుమార్, పంచరెడ్డి లక్ష్మణ్, కిరణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మోపాల్,జూన్ 5 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని న్యాల్‌కల్ గ్రామానికి చెందిన 13 మందికి రూ.5లక్షల 75వేలచెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు గంగాప్రసాద్,కిరణ్‌రావు,సతీష్‌రావులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శులతో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో రక్తదాన శిబిరం

ధర్పల్లి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన సుజావుద్దీన్,సురేష్, అజయ్, మున్న స్మారకార్థం ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరానికి యువ కుల నుంచి మంచి స్పందన లభించింది. రక్తదానం చేసి తోటివారి ప్రాణా లను నిలబెట్టవచ్చని ఈసందర్భంగా రక్తదాన శిబిరానికి వచ్చిన వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీశాంత్, షోయబ్, షాహీర్, రఘు, సుమన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

రెంజర్ల పాఠశాలకు రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ అవార్డు



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ అవార్డుకు జడ్పీహెచ్ఎస్ రెంజర్లపాఠశాల ఎంపికైంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రతిభకనబర్చిన సంస్థలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ 2025 పురస్కారాలను ప్రకటించింది. పాఠశాల విభాగంలో ప్రకటించిన 3 పురస్కారాలలో నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ రెంజర్ల పాఠశాలకు ద్వితీయ స్థానం దక్కింది. గురువారం సనత్‌నగర్‌లోని తెలంగాణ రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెంజర్ల పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సుద్దపల్లి మల్లేష్ పురస్కారాన్ని పర్యావరణ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ హమ్మద్ నదీమ్, మెంబర్ సెక్రెటరీ రవి గుగులోత్ చేతుల మీదు గా అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్‌ను జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లాసైన్స్ అధికారి గంగాకిషన్, శ్రీనివాస్ రావు, పాఠశాల హెడ్‌మాస్టర్ రవికుమార్, సిబ్బంది అభినందించారు

8న పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక



సమావేశంలో మాట్లాడుతున్న సంఘ నాయకులు

నిజామాబాద్ కల్చరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):ఈనెల 8న పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని వినాయక్‌నగర్‌లోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నర్సింలు, మైసల నారాయణలు తెలిపారు. ఈ పరిచయ వేదిక ఉదయం 11గంటలకు మొదలవుతుందని ఆయన తెలిపారు. పద్మశాలీ వధూవరుల కోసం ఈ పరిచయ వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. వధూవరుల రిజిస్ట్రేషన్ కోసం ఎలాంటి ఫీజు లేదని వారు తెలిపారు.

'విద్యాసంస్థపై చీటింగ్ కేసు నమోదు చేయాలి'



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నిజామాబాద్ అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి):నగరంలోని బైపాస్ రోడ్‌లో ఓ విద్యాసంస్థను అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని ఆ విద్యాసంస్థపై చీటింగ్ కేసు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లాప్రధాన కార్యదర్శి జన్నారపురాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాటాడుతూ ఓ విద్యాసంస్థ ఎటువంటి అనుమతులు లేకుండా వందల సంఖ్యలో అడ్మిషన్లు తీసుకున్నారని అన్నారు.వెంటనే చీటింగ్ కేసు నమోదు చేసి పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మనోజ్, రవి, సురేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. జిల్లా కేంద్రం లోని డీఈవో కార్యాలయంలో డీఈవో అశోక్‌ను కలిసి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభం అవుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంజలి, సహాయ కార్యదర్శి కుశాల్, నాయకులు మహేష్, పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న పోలీసులు

సిరికొండ జూన్ 5 (ఆంధ్రజ్యోతి) సిరికొండ మండలంలో పోలీసులు ప్రతీ రోజు రోడ్లపై డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. సిరికొండ ఎస్సై రామ్ తన సిబ్బందితో ప్రతి రోజు మండలంలో ఏదో ఒక చోట సాయంత్రం వేళలో మద్యం తాగి వాహనాలను నడిపే వారని పరీక్షిస్తున్నారు.రోజు రెండు,మూడు డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేస్తున్నందున మద్యం ప్రియులు తాగి నడిపించం తగ్గిస్తున్నారు. ఎస్సైగా రామ్ వచ్చిన నాటి నుండి మండలంలో రోడ్ల ప్రక్కన మద్యం తాగడం తగ్గించి వేశారు. మద్యం తాగి వాహనాలను నడపడం తగ్గిస్తున్నారు.

బక్రీద్ పండుగ ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష

సుభాష్‌నగర్,జూన్ 5 (ఆంధ్రజ్యోతి):బక్రీద్ పండుగ ఏర్పాట్లపై నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం పారిశుద్ధ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా సంబంధిత ప్రాంతాలలో పశువధ వ్యర్థాలను వెంట వెంటనే ఎత్తిపోయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత ప్రాంత జవాన్‌ల నెంబర్లను స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వ్యర్థాల సేకరణ కోసం ఫోన్ చేసిన వెంటనే స్పందించాలని కోరారు. డ్రైనేజీలు సైతం ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పరిశుభ్రత వ్యర్థాల నిర్వాహణకు సంబంధించిన ఎటువంటి ఫిర్యా దులు ప్రజల నుంచి రాకుండా చూడాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

డిచ్‌పల్లి,మే5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం (బి) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లబ్దిదారులతో కలిసి గురువారం కాంగ్రెస్ నాయకుడు వాసు బాబు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వాసు బాబు అందజేశారు.ఈ కార్యక్రమం లో విండో చైర్మన్ రామకృష్ణ, ఈవో బాలక్రిష్ణ, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలకు అధికారుల ఏర్పాట్లు

(ఐదో పేజీ తరువాయి)

ఎంపీటీసీలు,జడ్పీటీసీ స్థానాలపై దృష్టిపెట్టి పనులు చేస్తున్నారు. ఆయా పార్టీల తరపున నిర్వహించి కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటు న్నారు. పూర్తిస్థాయిలో ఎన్నికల కోసం సిద్ధమవుతున్నారు. ఎంపీటీసీ, జడ్పీ టీసీ స్థానాలకు పోటీ పార్టీ గుర్తులపై జరగనుండటంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన మండల, డివిజన్ స్థాయి నేతలు పోటీకి సిద్ధమవుతున్నారు. ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్ పదవులపై దృష్టి పెట్టి ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీ పరిధిలో కూడా ఇదే విధంగా పార్టీల నేతలు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అధికార పార్టీ నేతలు మాత్రం ముందుండి కార్యక్ర మాల్లో పా ల్గొంటున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీతో పాటు ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తమకు అనుకూ లంగా కార్యక్రమాలు జరిగే విధంగా చూసుకుంటున్నారు. మొత్తం గా ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన పోటీ చేసే విధంగా ఏర్పాట్లను చేసు కుంటున్నారు.

పచ్చదనంతో కాలుష్య నివారణ

(ఐదో పేజీ తరువాయి)

నాటడం ద్వారా పచ్చదనం పెంచడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా గత నెల 30వ తేదీన జిల్లా బాలభవన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ పర్యావరణ అధికారి లక్ష్మణ్ ప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారులు సంజయ్, రాధిక, వైద్యాధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటలో మునిగి బాలుడి మృతి

నిజామాబాద్ అర్బన్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బర్కత్‌పురా ప్రాంతంలో ఉన్న కుంటలో మునిగి అమీన్ ఉద్దీన్ అనే బాలు డు మృతి చెందాడు. హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు శుభకార్యా నికి తల్లిదండ్రులతో బంధువుల ఇంటికి వచ్చిన అమీన్ ఉద్దీన్ కొద్ది సేపటికే ఆడుకుందామని బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. బుధ వారం సాయంత్రం పశువధశాల వెనుక ఉన్న కుంటలో మునిగి పోయాడు. చాలా సేపటికి కుటుంబీకులు వెతికిన కనిపించలేదు. చివరకు కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చేపట్టిన పోలీసులు అమీన్‌తో ఉన్న మరో ఇద్దరి సమాచారం మేరకు కుంట వద్దకు వెళ్లి గురు వారం తెల్లవారు జా మున గాలించారు. చివరికి కుంట ఊబిలో చిక్కుకు పోయి శవమై కనిపించాడు. దీంతో కుటుంబీకుల రోధనలు మిన్నంటాయి. పోలీసు లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.